క్లుప్తంగా

మసీదులో ఎమ్మెల్యే శివకుమార్ ప్రార్థనలు



తెనాలిఅర్బన్: రంజాన్ పండగను ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆకాంక్షించారు. రామలింగేశ్వరపేట, రైస్ కాలనీలోని ఉస్మానియా మసీదును శుక్రవారం ఆయన సందర్శించారు. మత పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా మసీదు కమిటీ నాయకులకు రూ.25 వేలు అందజేశారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ ఖాసీం, కార్యదర్శి ఆలీఖాన్, సాయిబాబా మాస్టార్, ఇస్మాయేల్, అబ్దుల్ కరీమ్, షేక్ గౌస్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కఠారి హరీష్, షేక్ మీరావలి పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

తెనాలిఅర్బన్: వైఎస్సార్ సీపీ నాయకులు సంపత్ శివనాగేశ్వరరావు 8వ వర్ధంతి పురస్కరించుకుని కుర్రా శ్రీను, షేక్ మీరావలి సంయుక్త ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ రోడ్డులో శుక్రవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించారు. ముందుగా శివనాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి సభ్యులు షేక్ కాలేషా, అవుతు రాజశేఖర్‌రెడ్డి, కఠారి హరీష్, తుల్లిమల్లి చంటి, కె.రవిశంకర్, మునిపల్లి వంశీ, జి.పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నవధాన్యాల కిట్లు పంపిణీ



తెనాలిటౌన్: నందివెలుగులో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు నవధాన్యాల కిట్లు అందజేశారు. సర్పంచ్ ధూళిపాళ్ళ పవన్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు కిట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సిలార్ జానీ, ఉపసర్పంచ్ మంగా శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపండి



తెనాలిఅర్బన్: దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందని సీపీఎం జిల్లా నాయకులు భావన్నారాయణ, సీపీఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు పేర్కొన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార భేరి ర్యాలీని శుక్రవారం తెనాలి రైల్వేస్టేషన్ నుంచి ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 30 వరకు ప్రచార భేరి జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు కనపర్తి బెనహర్, సీపీఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్ వలీ, ఈశ్వర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్, ఏఐవైఎఫ్ నాయకులు పల్నాటి నాగరాజు, బి.రాజేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీను, శేఖర్ పాల్గొన్నారు.

26 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

మంగళగిరి: నగర పరిధిలోని ఆత్మకూరు కోకోకోలా సమీపంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీని మంగళగిరి రూరల్ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం రూరల్ ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల మేరకు.. కడప జిల్లా బద్వేలు నుంచి కాకినాడ పోర్టుకు సుమారు 26 టన్నులు (545 బస్తాలు) రేషన్ బియ్యం లోడుతో తరలి వెళుతున్న లారీని స్వాధీనం చేసుకుని డ్రైవర్ ఎస్‌కే చాంద్‌బాషా, క్లీనర్ పెరుమాళ్ల చినరాయుడును అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. లారీని పౌర సరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. రేషన్ బియ్యం లారీ పట్టుబడకుండా తప్పించుకునేందుకు అక్రమ రవాణాదారులు కొత్త ఎత్తుగడ వేశారు. వాస్తవానికి కడప జిల్లా బద్వేలు నుంచి కాకినాడ పోర్టుకు వెళ్లే దారి నగర పరిధిలోని కాజ టోల్‌గేట్ మీదుగా రావాల్సి ఉంది. టోల్‌గేట్ వద్ద పోలీసుల తనిఖీలతోపాటు టోల్‌గేట్‌ను తప్పించుకునేందుకు లారీని గుంటూరు నుంచి నంబూరు మీదుగా దుగ్గిరాల–మంగళగిరి రోడ్డు మీదుగా జాతీయ రహదారికి చేరుకునేందుకు యత్నించగా సమాచారం అందుకున్న పోలీసులు ఆత్మకూరు కోకోకోలా కంపెనీ వద్ద లారీని స్వాధీనం చేసుకున్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో పాలన

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- వాడవాడలా అంబేడ్కర్ జయంత్యుత్సవం
- రాజ్యాంగకర్తకు జన నివాళి



ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలిఅర్బన్/తెనాలి రూరల్/కొల్లిపర/: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంత్యుత్సవం సందర్భంగా రైల్వేస్టేషన్ రోడ్డులోని రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి ఎమ్మెల్యే శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. అంబేడ్కర్ గొప్పదనాన్ని కీర్తించారు. సభకు ఐక్యవేదిక వ్యవస్థాపకులు అక్కిదాసు కిరణ్‌కుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన పలువురికి అంబేడ్కర్ పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, తహసీల్దార్ రవిబాబు, వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, మాజీ వైస్‌చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, కౌన్సిలర్లు పేరం సంజీవరెడ్డి, మొగల్ అహ్మద్ బేగ్, కొమ్మురబత్తిని జయపాల్, ఆవుల కోటయ్య, కో–ఆప్షన్ సభ్యుడు పెచ్చింగ్ సుభానీ, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు బూరెల దుర్గ, దేసు శ్రీను, గుంటూరు కృష్ణ, ఈద్గా గౌస్ తదితరులు పాల్గొన్నారు.

■ రెవల్యూషనరీ యూత్ అసోసియేషన్ (ఆర్‌వైఏ) ఆధ్వర్యంలో చినరావూరులోని అంబేడ్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్‌వైఏ నాయకులు ఎ.ఉదయ్‌కిరణ్, కనపర్తి డేవిడ్, ఏంపీ రామ్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.

■ నవచైతన్య బీసీ సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు మేడిబోయిన గంగాయాదవ్ ఆధ్వర్యంలో సాయిబాబా గుడి వద్ద పేదలకు అన్నదానం చేశారు.

■ మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ పాల్గొన్నారు.

■ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు మాచిరాజు రామకృష్ణమూర్తి, నాయకులు మహ్మద్ ఆజ్గర్ ఆలీ, బొమ్మదేవర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

■ అంబేడ్కర్ సేవాట్రస్ట్ తెనాలి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కనపర్తి అబ్రహాం లింకన్, సందీప్, డేవిడ్ రాజు, శరత్ పాల్గొన్నారు.

■ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఉన్నం ధర్మారావు మాదిగ అంబేడ్కర్ జయంతి సందర్భంగా న్యాయవాది భూషణంను సన్మానించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు కూచిపూడి మోహన్, సుద్దపల్లి నాగరాజు సహకారంతో పేదలకు అన్నదానం చేశారు. దళిత సంక్షేమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తమనం భూషణం, అత్తోట శరత్, పినపాటి విజయరత్నం, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు కొండముది బోస్ బాబు, పేరుపోగు ఎలీషా, సుద్దపల్లి ప్రశాంత్, ఉన్నం అనిల్, ఉన్నం సుధీర్, ఉన్నం భూషణం పాల్గొన్నారు.

■ ఏపీయూడబ్ల్యూజే, టాలెంట్ ఎక్స్‌ప్రెస్ తెనాలి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన జర్నలిస్ట్ మేకల సుబ్బారావుకు అంబేడ్కర్ ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రదానం చేశారు. సుబ్బారావు దంపతులకు అవార్డు అందజేసి సత్కరించారు. మంచికలపూడి రవికుమార్, కనపర్తి రత్నాకర్, కనపర్తి బెన్‌హర్, దొండపాటి కోటేశ్వరరావు, గురిందపల్లి ప్రభాకరరావు, ఎస్ఎస్ జహీర్, గుమ్మడి ప్రకాశరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

■ చినరావూరులోని అంబేడ్కర్ యూనివర్సల్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టి.రామచంద్రుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏపీపీ ఎలిజబెత్ రాణి, పిల్లి ప్రేమ్‌రాజ్, దాసరి శ్రీధర్, పిల్లి విద్యాసాగర్, 13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత తదితరులు పాల్గొన్నారు.

■ తెనాలి తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ రవిబాబు పాల్గొన్నారు.

■ కొల్లిపరలోని ప్రధాన కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక, నాయకులతో కలిసి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వల్లభాపురంలోని ప్రధాన కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ వల్లభాపురం నిర్మల, ఉపసర్పంచ్ అవుతు పోతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అలకనందన పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్నంగి, అత్తోట, దావులూరు, చెముడుపాడు, చక్రాయపాలెం, తూములూరు, హనుమాన్‌పాలెం, అన్నవరపులంక తదితర గ్రామాలలోని ప్రధాన కూడళ్లలో అంబేడ్కర్ జయంత్యుత్సవం నిర్వహించారు.

■ తెనాలి రూరల్ మండలం కఠెవరంలో అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యురాలు పిల్లి ఉమాప్రణతి, మాజీ సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్ తమ్మా శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ సంకురు బుజ్జిబాబు, షేక్ ఆదం షఫీ, మంచాల శ్రీనివాస్, పసుపులేటి శ్రీనివాసరావు, బొనిగల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

■ కొలకలూరులోని మెయిన్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో నాయకులు కొలకలూరి నాగేశ్వరరావు, కె.రాజమోహన్, పినపాటి అనిల్‌కుమార్, మల్లవరపు బుల్లయ్య, కార్తికేయ, మోదుకూరు గురుదేవ్, పినపాటి రాజా, ప్రసాదం రాధారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

■ కఠెవరం గ్రామానికి చెందిన అంబేడ్కర్ యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో తెనాలిలోని ప్రభుత్వ వైద్యశాలలోని తల్లి పిల్లల వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు ఎల్‌బీసీ చిన్ని, అందే గోపినాథ్, బడుగు ఆశోక్, చక్రవర్తి, సువర్ణబాబు, మహేష్, తలతోటి దాసు, ముక్కాల మహేష్, చిన్న ఆశోక్, నవీన్, గోపి, ఆనంద్, చంటి, అనిల్, ఆశోక్, తేజ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

■ కొలకలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పినపాటి అనిల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాకీర్ హుస్సేన్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిపూడి జాన్‌బాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సవం నిర్వహించారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

■ తెనాలి ఏపీటీఎఫ్ జోనల్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంత్యుత్సవాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు, నాయకులు నాగ శివనారాయణ, వై.పూర్ణచంద్రరావు, కె.శ్రీనివాసరావు, పోతర్లంక శ్రీనివాస్, విజయబాబు, రాంబాబు పాల్గొన్నారు.

యుగ పురుషుడు అంబేడ్కర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యుగపురుషుడని తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టి.రామచంద్రుడు పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేటలోని కోర్టుల ప్రాంగణంలోని అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మండలపు వేణుగోపాలరావు, హరిదాసు గౌరీశంకర్, గుంటూరు కృష్ణ, పిల్లి విద్యాసాగర్, చింకా సురేష్‌చంద్ర యాదవ్, కంచర్ల చంద్రశేఖర్, డి.మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చినరావూరు అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న ఆర్‌వైఏ నాయకులు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీసీ సంక్షేమ సంఘ నాయకుడు గంగాయాదవ్



మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంత్యుత్సవం



తెనాలిలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయమూర్తి రామచంద్రుడు, న్యాయవాదులు



తెనాలిలో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రవిబాబు, సిబ్బంది



కొల్లిపర ప్రధాన కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే శివకుమార్



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు



కొలకలూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు



కఠెవరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ ఉమాప్రణతి, మాజీ సర్పంచ్ శివనాగేశ్వరరావు



వల్లభాపురం గ్రామంలోని ప్రధాన కూడలిలో..

మంచి చేసే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి

- తెనాలి ఎమ్మెల్యే శివకుమార్
- జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన

కొల్లిపర: అర్హతే ప్రామాణికంగా పైసా అవినీతికి తావులేకుండా కులమతాలు, పార్టీలు చూడకుండా నేరుగా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు చేర్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ మాత్రమేనని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కొనియాడారు. శుక్రవారం కొల్లిపరలో పార్టీ గ్రామ కన్వీనర్ భీమవరపు శివకోటిరెడ్డి(శివకోటి) ఇంటి వద్ద నుంచి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభించారు. ఎంపీపీ భీమవరపు పద్మావతి, జేసీఎస్ మండల కన్వీనర్ అవుతు శేఖరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆరిగ చంద్రారెడ్డి , సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, వార్డు కన్వీనర్లతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. టీడీపీ హయాంలో ప్రజలు ఎంత లబ్ధి పొందారు? ఈ నాలుగేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని బేరీజు వేసి ఓసారి పరిశీలించుకోవాలన్నారు. మీ సంక్షేమం, మీ బిడ్డల భవిష్యత్ కోసం సీఎం జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. మంచిచేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల ఖాతాల్లో నేరుగా రూ.2 లక్షల కోట్లను జమచేసిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని అన్నారు. తొలుత ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలిసి బొంతువారి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక, ఎంపీటీసీ చిలువూరి ఝాన్సీ, జొన్నల శివారెడ్డి, లంకిరెడ్డి సుధాకరరెడ్డి, గుదిబండి కృష్ణకిషోర్‌రెడ్డి(కిట్టు), కళ్ళం వీరారెడ్డి, నెర్లకుటుంబరెడ్డి, చెంచెల రామిరెడ్డి, ఉన్నం నాని, ఈమని హరికోటిరెడ్డి, అవుతు పోతిరెడ్డి, అవుతు నగేష్‌రెడ్డి పాల్గొన్నారు.



తెనాలి మూడోవ వార్డులో బుక్‌లెట్ అందిస్తున్న కౌన్సిలర్ కోటయ్య, కన్వీనర్ ప్రభాకర్



తెనాలి 14వ వార్డులో బుక్‌లెట్ అందిస్తున్న వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ వసంతరావు

తెనాలి పట్టణంలో..

తెనాలిఅర్బన్: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం తెనాలిలో శుక్రవారం ఉత్సాహంగా సాగింది. పట్టణంలోని దాదాపు అన్ని వార్డుల్లో కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ప్రతి ఇంటికీ అతికించారు. మూడో వార్డులో కౌన్సిలర్ ఆవుల కోటయ్య, తెనాలి పట్టణ కన్వీనర్ మన్నవ ప్రభాకర్ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. 14వ వార్డులో కౌన్సిలర్ దాసరి వీరవసంతరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

జగనన్నకు అండగా నిలవాలి

మంగళగిరి: భవిష్యత్‌లో కూడా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నకు అండగా నిలిచి గెలిపించుకోవాలని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. నగరంలోని రాజీవ్ సెంటర్‌లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించారు. కార్యక్రమంలో గంజి ఆనంద్, చింతక్రింది సాయి, సంగాబత్తుని సాయి, ఉప్పు మహేష్ పాల్గొన్నారు. రత్నాల చెరువులో పార్టీ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బట్టు రవి, వ్యాసం అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. 20వ వార్డు సచివాలయం పరిధిలో పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సంకె సునీత ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. 9వ వార్డులో యూత్ నాయకుడు ఆకురాతి రాజేష్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షంషాద్ బేగం పాల్గొన్నారు.



నగరంలోని రాజీవ్ సెంటర్‌లో సర్వే నిర్వహిస్తున్న ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితరులు

నాటక కళాకారుడు మల్లేశ్వరరావుకు సన్మానం



తెనాలిఅర్బన్: నందమూరి తారకరామారావు శత జయంత్యుత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో శుక్రవారం మనుషులంతా ఒక్కటే చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అనంతరం ప్రముఖ పౌరాణిక నాటక కళాకారుడు యెర్రు మల్లేశ్వరరావును సన్మానించారు. కార్యక్రమంలో కాటం రవికుమార్, జొన్నా శ్రీను, బండా శ్రీను, బలగోని జగదీష్, గిరి ఆంజనేయులు, బడే, వినుకొండ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దుకాణంలో చోరీ

మంగళగిరి: నగరంలోని సీకే ఉన్నత పాఠశాల ఎదుట గల శ్రీ హనుమాన్ సాల్ట్ జనరల్ స్టోర్‌లో శుక్రవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు షాపు షట్టర్ తాళాలు పగులగొట్టి దుకాణంలోని రూ.లక్ష నగదును దోచుకెళ్లినట్లు యజమాని ఎం.పూర్ణచంద్రరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్పందించిన పట్టణ ఎస్ఐ మహేంద్ర తన సిబ్బందితో సంఘటనా ప్రాంతానికి చేరుకుని క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉచితంగా చీరలు పంపిణీ

తాడేపల్లిరూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని తాడేపల్లి రూరల్ పరిధిలోని డోలాస్‌నగర్‌లో ఫోర్ కార్నర్స్ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు బుర్రా ప్రేమ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం డేవిడ్‌రాజు చేతుల మీదుగా మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. బేతపూడి సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు గాదె వరలక్ష్మి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణ అందరి బాధ్యత

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శివకుమార్, కృష్ణారెడ్డి తదితరులు

తెనాలిరూరల్: అగ్నిప్రమాదాలను నివారించడం అందరి బాధ్యతని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం ఆయన జిల్లా అగ్నిమాపక అధికారి కె.కృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. తొలుత అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. వేసవిలో అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక అమరవీరులకు నివాళి అర్పించారు. అనంతరం అధికారులు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు పలు సూచనలు చేశారు. మాక్‌డ్రిల్ ద్వారా ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ నెల 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా భీమ్‌రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బందితో పాటు నాయకులు కఠారి హరీష్, మన్నవ ప్రభాకర్, చింకా సురేష్ చంద్ర యాదవ్, డి.మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్తీలేని విత్తనాలు, ఎరువులు అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీలు మురుగుడు, మర్రి రాజశేఖర్
- వైఎస్సార్ అగ్రిటెస్ట్ ల్యాబ్‌లతో కల్తీలకు అడ్డుకట్ట
- వైఎస్సార్ అగ్రిటెస్ట్ ల్యాబ్ ప్రారంభం



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు

మంగళగిరి: రైతులకు కల్తీ లేని విత్తనాలు, ఎరువులను అందించి వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రూ.58లక్షలతో నిర్మించిన వైఎస్సార్ అగ్రిటెస్ట్ ల్యాబ్‌ను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతులకు కల్తీలేని ఎరువులు, పురుగుమందులు అందించి నాణ్యమైన ఉత్పత్తులను ప్రోత్సహించి మరింత ఆదాయాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అగ్రి టెస్ట్ ల్యాబ్ భవనం రూ.58లక్షలతో నిర్మించగా, మరో రూ.67 లక్షలతో అత్యాధునిక వసతులతో రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాటికి అడ్డుకట్ట వేసి నాణ్యమైన పంటలు పండించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం జరుగుతుందన్నారు.